# కొత్త జీవితం

-శశి సారధి

రైలు కన్నా వేగంగా పరుగుతీస్తోంది కనకలత మనసు. ఎన్ని సంవత్సరాల తర్వాతో బాల్య స్నేహితురాలిని కలుస్తోంది. ఒకటా, రెండా, ముప్ఫై ఐదు సంవత్సరాల స్నేహం తమది. ఆ రోజు ఎలిమెంటరీ స్కూలు నుంచి హైస్కూలుకి వచ్చిన రోజు. ఏదో పెద్దవాళ్లం అయిపోయిన భావన. కొత్త స్కూలు. కొత్త వాతావరణం. అందరూ లంగా, వోణీలతో ఉన్న పెద్ద పెద్ద అమ్మాయిలు. తెల్లటి గౌనులతో, గంభీరంగా తిరుగుతున్న సిస్టర్స్. కొద్దిగా భయం వేసింది. 6వ తరగతి 'ఎ' సెక్షన్ అన్న బోర్డు చూసి ఆ క్లాసులోకి అడుగుపెట్టింది. అదిగో అప్పడు చూసింది మొదటిసారి స్వర్ణలతను. రెండవ బెంచీలో చివరగా ఒదిగి కూర్చొని పెద్ద పెద్ద కళ్లతో తనని చూసిన చూపు ఇప్పటికీ మర్చిపోలేదు.

'ప్లీజ్, నాతో స్నేహం చెయ్యవూ'! అన్నట్లు ఉన్నాయి బెరుగ్గా ఉన్న ఆ చూపులు. వెంటనే వెళ్లి ఆ అమ్మాయి పక్కన కూర్చుంది. పరిచయాలు అయ్యాయి. ఆ అమ్మాయి తనను 'లతా' అని పిలిస్తే తను ఆ అమ్మాయిని 'స్వర్ణా' అని సంబోధించింది. తమ స్నేహం మరింత గట్టిపడడానికి తమకి వచ్చిన తెలుగు మాస్టారు కూడా ఒక కారణం.

స్కూలులో చేరిన కొన్ని రోజులకు, ఒకరోజు ఇంటర్‌వెల్‌లో ఎవరో వెనుక నుంచి "బంగారు తీగలూ ఆగండి" అని పిలవడం వినిపించింది.

తిరిగి చూస్తే తెలుగు మాస్టారు. ఆశ్చర్యంగా చూస్తున్న తమతో, 'స్వర్ణ' అన్నా, 'కనక' అన్నా బంగారమేనని, ఇంక 'లత' అంటే 'తీగ' అని, అందుకని, తమ ఇద్దరి పేర్లకి అర్థం ఒకటేననీ చెప్పారు. దానితో ఆయన మీద చాలా గౌరవం కలిగింది. తర్వాత తెలిసింది. ఆయన పేరు సీతారామశాస్త్రిగారని, ఆయన తెలుగులోనే కాక, ఇంగ్లీషు, సంస్కృతాలలో కూడా ఎం.ఎ చేశారని.

కాలేజీలో ఆయన ఇంగ్లీషు లెక్చరరుగా చేసేవారని రిటైర్ అయ్యాక తమకు తెలుగు చెప్పటానికి వచ్చారనీను. అది నిజంగా తమ అదృష్టమనే చెప్పాలి. ఎందుకంటే ఎంతో కష్టమైన వ్యాకరణాన్ని చాలా సులువు పద్ధతిలో అర్థం అయ్యేలా చెప్పేవారు. అలాగే మౌనంగా, బిడియంగా ఉండే స్వర్ణని ఎంతో ప్రోత్సహించేవారు.

"నీ జవాబులో భావవ్యక్తీకరణ బాగుంది. అలాగే నీ చేతివ్రాత కూడా బాగుంది. కథలు రాయడానికి ప్రయత్నించు" అనేవారు.

అప్పుడప్పుడు స్వర్ణ రాసేది కూడా. తర్వాత సంవత్సరం ఎందుకో ఆయన ఉద్యోగం మానేశారు. దానితో స్వర్ణని ప్రోత్సహించేవారు కూడా ఎవరూ లేరనే చెప్పాలి. ఇలా ఆ స్కూలులోనే 10వ తరగతి వరకూ చదివారు. కాలేజీలో ఏ గ్రూపు తీసుకోవాలో చర్చ వచ్చింది. తను ఎం.పి.సి. తీసుకుంది.

"బాబోయ్! నేను లెక్కల్లో చాలా పూర్" అంటూ స్వర్ణ బై.పి.సి. తీసుకుంది. అలా క్లాసులు మారినా, తమ స్నేహం మాత్రం తగ్గలేదు. రోజూ సాయంత్రం ఇంతకుముందులాగే, ఎవరో ఒకరి ఇంట్లో కలుసుకుని, తమకు కామన్ సబ్జెక్ట్ అయిన ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషు, తెలుగు చదువుకునేవారు. తమ ఇంట్లో వెనకవైపు ఉన్న గది స్వర్ణకి ఎంతో ఇష్టం. అక్కడ నుంచి దూరంగా సముద్రం కనిపించేది.

"ఇక్కడ నాకు చాలా బాగుంటుంది లతా!" అని చాలాసార్లు అనేది. ఇంక ఆదివారం. ఇంతకుముందులాగే సాయంత్రం బీచ్‌కి వెళ్లడం, గవ్వలు ఏరడం, నడిచి, నడిచి, చివరగా లైట్‌హౌస్ గోడకు చేరబడి, అక్కడ లైటు వెలిగించే వరకూ కూర్చునేవారు. స్వర్ణ అప్పుడప్పుడు జువాలజీ, బోటనీ రికార్డులు తెచ్చుకొని, అక్కడే గీసుకునేది.

"బొమ్మలు చాలా బాగా వస్తున్నాయి స్వర్ణా! నువ్వు పెయింటింగ్ ఎందుకు నేర్చుకోవు?" అంటే నవ్వేసేది.

"టైమ్ ఎక్కడుంది? చదువుకోవడానికే చాలడం లేదు" అనేది.

అలాగే తమ డిగ్రీ చదువు కూడా పూర్తి అయ్యింది. అప్పుడు ఈ రోజుల్లా కాదు. డిగ్రీ అవ్వగానే ఆడపిల్లలకు పెళ్లి చేయకపోతే వింతగా చెప్పుకునేవారు. అందుకే తల్లిదండ్రులు, ఇంటర్ పూర్తయిన దగ్గర నుంచీ సంబంధాలు చూసేవారు. తన డిగ్రీ పరీక్షలు అవ్వగానే, తనకు పెళ్లి నిశ్చయం అవ్వడం. పెళ్లవ్వడం అంతా కలలోలా జరిగిపోయాయి. ఇప్పుడు వెనక్కి తిరిగి చూస్తే ఆ రోజులు అలికేసినట్టుగా గుర్తుకు వస్తాయి అంతే.

తను అత్తవారింటికి బయలుదేరుతుంటే "నువ్వు లేకుండా ఎలా? ఏ పనీ చెయ్యలేను నేను" అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది స్వర్ణ. అప్పుడు స్వర్ణకి కూడా ఇంచుమించు సంబంధం కుదిరింది. అందుకే "నీక్కూడా పెళ్లి అవుతుంది. అప్పుడు నన్ను మర్చిపోతావులే" అని తను సరదాగా అనేది.

"అయితే నువ్వు నన్ను అప్పుడే మర్చిపోయావన్న మాట" అంది బాధపడుతూ స్వర్ణ.

"లేదు. లేదు నా ఉద్దేశం అది కాదు" అని సర్ది చెప్పినా, స్వర్ణ కళ్లల్లో బాధ పోలేదు. అనవసరంగా స్వర్ణని బాధపెట్టానని తనూ బాధపడింది.


ఆ తర్వాత ఎప్పుడూ దెబ్బతిన్నట్లున్న స్వర్ణ కళ్లే గుర్తుకు వచ్చేది. అయినా క్రమం తప్పకుండా ఉత్తరాలు రాసుకునే వారు.

పెళ్లయిన ఆర్నెల్లకు భర్తకు అమెరికాలో ఉద్యోగ అవకాశం వచ్చింది. "ఇదంతా నీ అదృష్టమే. నేను ఎప్పటి నుంచి ప్రయత్నం చేస్తున్నానో తెలుసా"! అని భర్త తనని అందలం ఎక్కించాడు.

ఎప్పుడూ నవల్స్‌లో చదివే అమెరికాను ప్రత్యక్షంగా చూస్తాననే సంతోషం, అందర్నీ వదలి దూరంగా వెళ్తున్నాననే దిగులు... అన్నీ కలిసి తనని ఆలోచనల్లో ఉక్కిరి బిక్కిరి చేశాయి.

తను వెళ్లేముందు ఒక వారం రోజులు స్వర్ణ వచ్చి తనతో ఉంది. అప్పుడు ఇప్పట్లా ప్రతీ ఇంట్లో ఒక్కరైనా అమెరికా వెళ్లే రివాజు లేదు. అమెరికా అంటే అందరికీ అందుబాటులోలేని ప్రదేశం.

అందుకే స్వర్ణ "మళ్లీ నిన్ను చూస్తానో లేదో. అమెరికా వెళ్లినవాళ్లు తిరిగి వస్తారా?'' అనేది. వారానికి ఒక ఉత్తరం అయినా రాసుకోవాలని ప్రమాణాలు చేసుకొని, ఇద్దరూ విడిపోయారు. తర్వాత స్వర్ణ తన పెళ్లి శుభలేఖ పంపుతూ తప్పకుండా రావాలని రాసింది. కానీ అప్పుడు గణేశ్ కడుపులో ఉండడంతో, భర్త అక్కడే పురిటికి ఏర్పాట్లు చేయడం రాలేకపోయింది. గణేశ్ పుట్టాక వాడి ఫోటో పంపుతూ పెళ్లికి రాలేదని ఏమీ అనుకోవద్దని, వీలైనంత త్వరలో వస్తానని జాబు రాసింది. తర్వాత చాలా రోజులు స్వర్ణ దగ్గర నుంచి ఉత్తరాలు రాలేదు. కోపం వచ్చిందేమో అనుకుంది. స్వర్ణ వాళ్ల అమ్మగారికి ఉత్తరం రాసి, స్వర్ణ కొత్త అడ్రస్ సంపాదించి స్వర్ణకి ఉత్తరం రాసింది. దానికి జవాబు వచ్చింది.



కానీ ఇంతకు ముందులా విపులంగా కాక, క్షేమ సమాచారంతో మాత్రమే వచ్చేవి. కొన్నాళ్లకు తనకి కూతురు పుట్టిందని, తమ స్నేహానికి గుర్తుగా 'స్నేహలత' అని పేరు పెట్టానని రాసింది. తండ్రి పోయినప్పుడు, ఇండియా వచ్చినప్పుడు స్వర్ణ కూతుర్ని తీసుకొని వచ్చింది.

అప్పుడే అన్నయ్యలు ఇల్లు అమ్మేద్దామని అనుకోవడం విన్నాది. తండ్రి పోయిన దుఃఖం, పుట్టి పెరిగిన ఇల్లు చేజారిపోతుందనే భయంతో స్వర్ణతో సరిగ్గా మాట్లాడలేకపోయింది. రెండు రోజులు ఉండి స్వర్ణ వెళ్లిపోయింది. వెళ్లే ముందు "ఇల్లు అమ్ముతున్నారని బాధపడకు లతా! మీరు ఎలాగూ ఇండియా వచ్చేద్దామనుకుంటున్నారు కదా. ఈ ఇల్లు నీకే అమ్మమను'' అంది. అదే మాట అన్నయ్యలతో అంది "బయటివాళ్లకు అమ్మే బదులు నాకే అమ్మండి'' అంటే ఆలోచించి చెబుతామన్నారు.

***

ఈ సంఘటన జరిగి అప్పుడే పది సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు ఇంక తాము ఇండియాకి రావడానికి నిశ్చయించుకున్నాక ఇల్లు తనకే అమ్మారు.


"రేటు పెరుగుతుందని ఇన్నాళ్లూ మీ అన్నయ్యలు ఆగారా" అన్నాడు భర్త.

"పోనీలెండి. మనవాళ్లే కదా! అయినా ఇల్లు మనదైంది" అని సర్దిచెప్పింది.

కానీ వచ్చాక తెలిసింది. ఎలాగూ అమ్మేస్తాం కదా అని ఈ పదేళ్లూ ఇల్లు రిపేర్లు చేయించలేదు. ఇల్లంతా చెడ పట్టింది. ఆరు నెలలు కష్టపడి డబ్బు మంచినీళ్లల్లాగా ఖర్చు పెడితే తాము అనుకున్నట్లుగా తయారయ్యింది. ఇంక ఇప్పుడు ఇన్నాళ్లకు ఖాళీ దొరికి స్వర్ణను కలవడానికి బయలుదేరింది. తెల్లవారితే స్వర్ణను చూస్తుంది. ఎలా ఉందో? అనుకుంటూ నిద్రలోకి జారుకుంది కనకలత.


***

తెల్లవారింది. స్టేషన్‌లో రైలు ఆగగానే కళ్లు స్వర్ణకోసం ఆత్రంగా వెతికాయి. కానీ స్వర్ణ భర్త, కూతురు మాత్రమే కనిపించారు.



## తీరిన టాబు కోరిక

టాబు నటించిన తాజా చిత్రం 'చీనీ కమ్' సినిమాలోని ఆమె నటనని అందరూ ప్రశంసిస్తున్నారు. తను సినిమా రంగంనుంచి విరమించేలోగా కనీసం ఒక ఇంగ్లీష్ చిత్రంలోనైనా నటించాలనే కోరిక కోరికగానే మిగిలిపోతుందేమో అనుకుంటున్న సమయంలో 'నేమ్‌సేక్' సినిమాలో అవకాశం వచ్చింది. తన కల ఇంత తొందరగా నెరవేరుతుందని ఊహించని టాబు ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోతోంది.




"స్వర్ణ రాలేదా" చాలా నిరాశగా అనిపించింది.

ఇంటికి చేరాక, 'లతా' అంటూ వచ్చిన స్వర్ణతో "ముందు ఇంట్లోకి తీసుకెళ్లు. తర్వాత కుశలప్రశ్నలు వేద్దువుగానీ" అన్న భర్త మాటతో ముఖం చిన్న బుచ్చుకుంది.

తన చెయ్యి పట్టుకొని లోపలకి తీసుకొని వచ్చింది. లతకి కూడా ఎలాగో అనిపించింది. స్వర్ణ చాలా దిగులుగా కనిపించింది లతకు.

"నీకు ఇష్టమని గారెలు వేశాను" అని కొసరి కొసరి తినిపించింది. స్నేహ కాలేజీకి, శ్రీధర్ ఆఫీసుకి వెళ్లాక తీరుబడిగా మాట్లాడుకోవచ్చు అనుకొంది. కానీ అతను ఎంతకీ వెళ్లడం లేదు. 11.30 గంటలు దాటాక అడిగింది.

"స్వర్ణా! మీ ఆయన సెలవు పెట్టారా?" అని.

"అయ్యో! నీకు చెప్పనే లేదు కదూ! ఆయన ఉద్యోగం మానేశారు. కన్సల్టెన్సీ పెట్టారు."

"మరి ఆఫీసు?"

"ఇదే, ఇక్కడే" అన్న సమాధానం వచ్చింది.

"మరి ఈ అపార్ట్‌మెంట్‌కి ఒక్కటే గుమ్మం, ఎవ్వరైనా వస్తే నీకు ఇబ్బంది కదా!"

"నేను బయటకు వెళ్లను కదా! ఇలా వంటింట్లో, బెడ్‌రూమ్‌లో కాలక్షేపం చేసేస్తాను" అన్నది.

ఆ రోజంతా ఆ విషయం గురించే ఆలోచించింది లత. ఇలాగే కట్టేసినట్లు, ఇంట్లోనే ఉండాలంటే, జీవితం ఎంత నిస్సారంగా ఉంటుంది. అందుకేనేమో స్వర్ణ అంత 'డల్'గా ఉంది అనుకుంది. మధ్యాహ్నం ఏదో పని మీద అతను బయటకు వెళ్తే, గబగబా ఇల్లు తుడిచింది.

"ఇదేంటి స్వర్ణా! పనిమనిషి లేదా?" అంది ఆశ్చర్యపోతూ.

చిరునవ్వే సమాధానం అయ్యింది. ఇంక రెట్టించలేదు లత.

తర్వాత చిన్నప్పటి కబుర్లు చెప్పుకుంటూ, మధ్యాహ్నానికి పకోడీలు, రాత్రికి వంట చేసింది లత. చేస్తానన్నా సాయం చెయ్యనివ్వలేదు.

రాత్రి భోజనాలు అయ్యాక, స్నేహ గదిలో కూర్చున్నారు. అపుడు తను తెచ్చిన లేప్‌టాప్ బయటకు తీసింది లత.

"ఆంటీ... నాకేనా?" అని సంభ్రమంగా అడిగింది స్నేహ.

"కాదు. మీ అమ్మకు" అంది.

"అమ్మకెందుకు? అమ్మేం చేసుకుంటుంది?" అంది స్నేహ.

"నాకెందుకు లతా! స్నేహ ఈ సంవత్సరం ప్రాజెక్ట్ వర్క్ చెయ్యాలి. తనకి ఉపయోగపడుతుంది" అంది.

వచ్చిన దగ్గర నుంచి చూస్తోంది లత. ప్రతీదానికి తల్లిని తక్కువ చేసి మాట్లాడుతుంది స్నేహ. అలాగే శ్రీధర్ కూడా. కళ్లల్లో నీళ్లు తిప్పుకోవడం తప్ప ఏమీ మాట్లాడటం లేదు స్వర్ణ.

చిన్నప్పటి నుంచీ స్వర్ణ సమస్యలన్నీ తనే తీర్చేది. ఇప్పుడు కూడా తనే ఏదో ఒకటి చెయ్యాలి అనుకుంది.

***

మర్నాడు సాయంత్రం "ఒక ఐ పాడ్ కొనాలి స్నేహా! మంచి షాపుకి తీసి కొనివెళ్తావా?" అని అడిగింది. ఈ రోజు ఎలాగైనా స్నేహతో మాట్లాడాలి అని నిశ్చయించుకుంది.

స్నేహ స్కూటీ మీద ఇద్దరూ బయలుదేరారు.

షాపు దగ్గర అడిగింది స్నేహా "ఐ పాడ్ ఎవరికి ఆంటీ?" అని.

"మీ అమ్మకు" సమాధానం విని పకపకా నవ్వింది స్నేహ.

"జోక్ చెయ్యకండి ఆంటీ, అమ్మకి ఎందుకు?" దానికి లతకి చాలా కోపం వచ్చింది.

"అదేం! మీ అమ్మకి పాటలు వినాలని ఉండదా? చిన్నప్పుడు చదువుకునే

టప్పుడు కూడా పక్కన రేడియో పెట్టుకునేది. కొంచెం కరుగ్గానే చెప్పింది.

దాంతో కొంత తగ్గిన స్నేహ, "ఇంట్లో టేప్‌రికార్డర్ ఉంది కదా!" అని అంది.

"అవును. ఉంది కానీ వినడానికి అవుతుందా? ఆఫీసుకి ఎవరో ఒకరు వస్తూనే ఉంటారు. ఇంక సాయంత్రం నీ చదువుకి ఆటంకం అవుతుందని పెట్టుకోదు. రాత్రి టీవీలో కూడా తనకి ఇష్టమైన ప్రోగ్రామ్స్ చూస్తున్నట్లు కనిపించడం లేదు. రిమోట్ ఎప్పుడూ నీ చేతిలోగానీ, మీ నాన్నగారి చేతిలోగానీ ఉంటుంది. సరే ఆ సంగతి ఇప్పుడు ఎందుకుగాని, ముందు ఐపాడ్ కొందాం పద'' అంది.

ఏపిల్ ఐపాడ్ రెండు తీసుకుంది. వేరు వేరుగా పేక్ చెయ్యించింది. తర్వాత అక్కడే ఉన్న రెస్టారెంట్‌కి వెళ్ళి ఐస్‌క్రీమ్ ఆర్డర్ ఇచ్చి ఒక పేకెట్ స్నేహ చేతిలో పెట్టింది.

"నాకా ఆంటీ! మీకొకటి, అమ్మకొకటి అనుకున్నాను. థాంక్స్ ఆంటీ'' అంది.

"థాంక్స్ నాకు కాదు. ఇంటికి వెళ్ళాక మీ అమ్మకు చెప్పు. నువ్వు ఐపాడ్ కావాలని సరదా పడ్డావట కదా! నీ పుట్టినరోజుకి కొనాలని అనుకుందిట మీ అమ్మ. కానీ నువ్వు నీ స్కూటీ మీద మీ అమ్మను ఎక్కించుకోవుట కదా! నిష్టూరంగా అంది లత.

"అది కాదు ఆంటీ!'' అంటూ నసిగింది స్నేహ.

ఇంక స్నేహతో మాట్లాడడానికి ఇదే మంచి సమయమనుకొని "నువ్వు పుట్టినప్పుడు మీ అమ్మ 'నాకు కూతురు కాదు ఒక స్నేహితురాలు పుట్టింది' అని ఎంతో సంతోషంగా నాకు ఉత్తరం రాసింది. నీ ప్రవర్తన వల్ల మీ అమ్మ మనసు ఎంత గాయపడి ఉంటాదో ఆలోచించు. అయినా నువ్వే కాదు మీ తరం అంతా ఇలాగే ఉన్నారు. మేము నలుగురైదుగురు పిల్లలున్న కుటుంబాల నుంచి వచ్చాం. మాకు ఏదైనా కావాలంటే నెలల తరబడి ఎదురు చూసే వాళ్ళం. పెద్దవాళ్ళని అడగడానికి కూడా భయపడేవాళ్ళం. ఒక్క నవల కొనుక్కోవాలంటే రెండు మూడు నెలలు డబ్బులు దాచుకొని కొనుక్కునే వాళ్ళం. ఇప్పుడు మీకంతా సులువు అయిపోయింది. మీరు ఏదైనా కోరుకోగానే మీకు శ్రమ లేకుండా అవి అమురుతున్నాయి. అందుకే మీకు వాటి విలువగానీ, వాటిని ఇచ్చిన తల్లిదండ్రుల విలువగానీ తెలియడం లేదు'' ఆవేశంగా అంది. తర్వాత పాలిపోయిన స్నేహ ముఖం చూసి అయ్యో! చిన్నపిల్లని ఇన్ని మాటలు అన్నానే అనిపించి "సారీ స్నేహ! స్వర్ణని మీరు చాలా కించపరుస్తున్నారని అనిపించింది. అయినా నేను జనరల్‌గా అన్నాను అంతే. ఏమీ అనుకోకు'' అని సర్దిచెప్పింది.

ఇంటికి వచ్చాక ఏదో ఆలోచిస్తున్నట్లు ఉన్న స్నేహను చూసి "ఏంటి లతా! స్నేహ అలా ఉంది?'' అంది స్వర్ణ.

"ఏం లేదులే, నువ్వేం కంగారు పడకు'' అంటూ ఒక ఐ పాడ్ చేతిలో పెట్టింది.

"నాకెందుకు'' అంటూ "థాంక్స్ లతా! నాకు కూడా ఎప్పటినుంచో కావాలని ఉంది కానీ, బయటికి చెప్తే స్నేహ, వాళ్ళ నాన్నగారు నవ్వుతారని చెప్పలేదు'' అంది నీళ్ళు నిండిన కళ్ళతో.

రాత్రి భోజనాలు అయ్యాక బాల్కనీలో కూర్చున్నారు లత, స్వర్ణ. "నువ్వు చిన్నప్పుడు కథలు రాసేదానివి కదా! ఇప్పుడు ఏమైనా రాస్తున్నావా''? అంది లత.

"ఏదో అప్పుడప్పుడు రాస్తుంటానుగానీ, ఎప్పుడూ పత్రికలకు పంపే ధైర్యం చెయ్యలేదు'' అంది స్వర్ణ.

"నాకు చూపించు నేను చదివి చెప్తాను'' అంది లత.


వంటింట్లో స్టూలు వేసుకొని అటక మీద చూసింది స్వర్ణ. విస్తుపోయిన లతతో "నా సామాన్లు పెట్టుకోవటానికి, ఇంట్లో ఎక్కడా జాగా లేదు లతా. అందుకే నా పుస్తకాలు, కాగితాలు అటకమీద పెట్టాను'' అంది సంజాయిషీ చెప్పున్నట్టు.

ఆ రాత్రి అందరూ నిద్రపోయినా లత మాత్రం స్వర్ణ కథలు చదివింది. ఒక స్నేహితురాలిగా కాకుండా ఒక పాఠకురాలిగా చదివింది. బాగానే ఉన్నట్లు అనిపించాయి. ఆ రాత్రి నిద్రపట్టలేదు.

కనకలతకు స్వర్ణ సంతోషంగా లేదు అది మాత్రం తనకు తెలుసు. స్వర్ణ కళ్ళల్లో చిన్నప్పటి మెరుపు చూడగలనా అనుకుంది. స్వర్ణకి ఇల్లయితే ఉంది గానీ అందులో ఏ ఒక్క మూలైనా తన సొంతం అని అనుకోలేదు. ఇలా ఎందుకు అవుతుంది?

ఆడది ఆదిశక్తి, మహిళ - మహంకాళి, స్త్రీ-మహాశక్తి, ఇల్లాలు - ఇంటికి దీపం, మగువ - మహారాణి... ఇవన్నీ వట్టిమాటలే! వాస్తవంగా కనిపించేది దీనికి వ్యతిరేకం. ఇంట్లో ఆడవాళ్ళు చేసే పనికి విలువ లేదు. ఇంక బయటకు వెళ్ళి ఉద్యోగాలు చేసేవాళ్ళు. 'నేను ఉద్యోగం చేస్తున్నానంటే, దానికి మావారి సహకారమే కారణం' అంటారు. అదే ఏ మగవాడైనా 'నేను ఉద్యోగం చేస్తున్నా

## చెట్ల తల్లి



ఒరిస్సాకి చెందిన 48 ఏళ్ళ ఊర్మిళా బెహేరా తమ వూళ్ళోనో, పొరుగూరిలోనో రోజూ 10 చెట్లు నాటుతుందిట! గత 15 ఏళ్ళల్లో 60 గ్రామాలలో ఆమె లక్ష చెట్లకు పైగా నాటిందిట. ఆమె ధనవంతురాలేమీ కాదు. పూరిగుడిసెలో ఉండే సామాన్యురాలు. పర్యావరణ రక్షణకి చెట్లు నాటటం ముఖ్యమని నమ్మి ఆచరిస్తున్న సేవిక. ఆ పల్లెవాసులంతా ఆమెను 'గచ్ఛామా' (చెట్లతల్లి) అనిపిలుస్తున్నారు. దీనికని తనకున్న వ్యవసాయ భూమిని కూడా అమ్మేసిన త్యాగమూర్తి. నదీతీరాల్లో, స్కూలు గ్రౌండ్సులో కూడా ఆమె చెట్లు నాటుతుంది. వాటిలో వేప, మామిడి, రావి, మర్రి, జామ, తాడి, ఖర్జూరం, టేకు, కొబ్బరి...ఇలా ఎన్నో వున్నాయి. నాటటమే కాదు అవి బ్రతికి వర్షాధారంగా నిలబడగలిగేవరకూ సంరక్షిస్తుంది. తనకు కొడుకులు లేరని- చెట్లే తన కొడుకులని అంటుందీ తల్లి! ఏడాది నిండాక చెట్లకి బర్త్‌డే కేకుని కూడా కట్ చేస్తుంది. మనిషి మారి స్వార్థపరుడై చెడ్డవాడు కావచ్చు కాని, చెట్టెప్పటికీ మనిషికి చెడు తలపెట్టదు అంటుంది ఆమె. చివరి శ్వాసవరకూ తానిలాగే చెట్లకి సేవ చేస్తానంటోంది!

-తటవర్తి



నంటే నా భార్య ఇచ్చే సహకారం వల్లే' అని అంటారా? ఇలా చాలాసేపు ఆలోచించింది లత.

రేపు ఎలాగైనా ఆ కథలు పత్రికలకు పంపించాలి అనుకుంది. అనుకున్నట్లే మర్నాడు బయటకు వెళ్లి రకరకాల వార, మాస పత్రికలు కొని తెచ్చి వాటిలో ఉన్న చిరునామాల ప్రకారం అన్నీ పోస్టల్‌లో వేసి వచ్చి, ఊపిరి పీల్చుకుంది. తను చెయ్యాల్సింది చేసింది. ఆపై స్వర్ణ అదృష్టం అనుకుంది. అలాగే వంటింటి పక్కన ఉన్న బాల్కనీలోకి స్వర్ణ తప్ప ఎవరూ రావడం లేదని గమనించింది. అక్కడ ఎండ కూడా ఎక్కువగా పడడం లేదు. అదంతా శుభ్రం చేసి అక్కడ ఓ టేబిల్, కుర్చీ వేసి "ఇదిగో స్వర్ణా! నీకంటూ ఒక జాగా తయారుచేశాను. మనకి ఏదైనా కావాలంటే మనమే సాధించుకోవాలి. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని వేచి చూడడం అవివేకం స్వర్ణా!అయినా మెత్తటి వాళ్లని చూస్తే మొత్తబుద్ధి వేస్తాదని అంటారు కదా! స్నేహ కూడా నిన్ను కించపరుస్తుందంటే, దానికి ఒక రకంగా నువ్వే కారణం. నువ్వ ఏమీ అనవనే ధైర్యం. నువ్వు గట్టిగా ఉండాలి స్వర్ణా!'' అని హితబోధ చేసింది.

★★★

వారం రోజులు ఉండి ఊరికి బయలుదేరింది కనకలత. స్వర్ణని తనతో రమ్మని చాలా బలవంతం చేసింది. స్నేహకి సెలవులు ఇచ్చాక ఇద్దరం కలిసి వస్తామని సర్దిచెప్పింది స్వర్ణ.

ఇమెయిల్ అడ్రస్ ఇచ్చిన లతతో "వద్దు లతా! నాకు ఉత్తరాలు రాయడమే బాగుంటుంది. అయినా పోస్ట్‌మేన్ కోసం ఎదురుచూడ్డం, మన స్నేహితులు, వాళ్ల భావాల్ని, స్వహస్తాలతో రాసిన ఉత్తరాలు ఇచ్చే ఆనందం, ఒక బటన్ నొక్కితే వచ్చే ఎలక్ట్రానిక్ మెయిల్‌లో వస్తుందంటావా? అంది.

"అమ్మో స్వర్ణా! మాటలు బాగానే మాట్లాడుతున్నావే! ఎంతయినా రచయిత్రివి కదూ! అంది లత.

"ఆ కథలు ఎవరైనా ప్రచురించినప్పుడు కదా నేను రచయిత్రిని అయ్యేది'' నవ్వేస్తూ అంది స్వర్ణ.

★★★

ఊరికి వచ్చిన చాలా రోజులు స్వర్ణ ఎలా ఉందో అనే ఆలోచించేది లత. స్వర్ణ తను చెప్పినట్లుగానే ఉత్తరాలు రాసేది. మొదటి ఉత్తరంలో "నువ్వు ఏం చెప్పావోగానీ, స్నేహ ఇప్పుడు నిజంగా నాకు స్నేహితురాలిలాగే ఉంది'' అంటూ రాసింది.

ఇలా రెండు, మూడు నెలలు అయ్యాక, ఒక రోజు స్వర్ణ దగ్గర నుంచి ఒక ముఖ్యమైన ఉత్తరం వచ్చింది. అదేంటంటే, తను పంపిన రెండు కథలు ప్రచురణకి స్వీకరించారని, ఇప్పుడు తన మీద తనకి నమ్మకం వచ్చిందని. తమ చిన్ననాటి స్నేహం గురించి కొత్తగా కథ మొదలుపెట్టానని రాసింది. అది చదివిన లత, తన వంటింటి బాల్కనీలో కూర్చొని, కథ రాస్తున్న స్వర్ణని ఊహించుకొని తృప్తిగా నిట్టూర్చింది.

★★★

ఆరునెలలు తిరగేటప్పటికి స్వర్ణ నుంచి ఇంకొక జాబు వచ్చింది. అది చదివిన లత ఎగిరి గంతేసినంత పని చేసింది. ఆ ఉత్తర సారాంశం ఏంటంటే తమ స్నేహం గురించి రాసిన కథ పంపిన పత్రికవాళ్లు దాన్ని నవలగా రాయమన్నారని. తాము చిన్నప్పుడు తిరిగిన ప్రదేశాలు తనకు లీలగా మాత్రమే గుర్తున్నాయని, అందువలన తను ఒక పదిరోజులు ఉండడానికి వస్తానని రాసింది. చివరలో 'మా అమ్మ నాకు జన్మ ఇచ్చింది. కానీ నువ్వు నాకు కొత్త జీవితం ఇచ్చావు లతా! నువ్వు ధైర్యం చెప్పి కథలు పత్రికలకు పంపించకుండా ఉంటే అవి ఇంకా అటకమీదే ఉండేవి. నా కోసమే దేవుడు నిన్ను అమెరికా నుంచి తిరిగి వచ్చేలా చేశాడు' అంటూ రాసింది.

ఉత్తరం చదవగానే, ఆనందంతో భర్తకు చూపించింది. అది చదివి ఆయన నవ్వుతూ "నీ స్నేహితురాలి విజయంలో తన వంతు కంట్రిబ్యూషన్‌కన్నా, నీదే ఎక్కువ తెలుసా! ప్రతీ మనిషిలో నిగూఢంగా ఏదో ఒక టాలెంట్ ఉంటుంది. కొంతమంది అదృష్టవంతులు వాళ్లే దాన్ని పైకి తెచ్చుకుంటారు. కొంతమందికి తల్లిదండ్రుల ద్వారా బయటకు వస్తుంది. కొంతమందిని జీవిత భాగస్వాములు ప్రోత్సహిస్తారు. స్వర్ణలత విషయంలో ఆ పని నువ్వు చేశావు'' అన్నారు.

స్నేహితురాలికి వచ్చే కీర్తిలో తనకూ భాగం ఉందని, ఇంకొక మనిషి కల నెరవేరడానికి తను కారణమైనందుకు ఆనందిస్తూ, స్వర్ణకి ఎంతో ఇష్టమైన వెనుక గదిలో తను రాసుకోవడానికి ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైంది కనకలత.

★



## టర్నింగ్ పాయింట్

అదృష్టం వెతుక్కుంటూ రావడమంటే ఇదేమరి. బాపు దర్శకత్వంలో రూపొందబోయే సినిమాలో ఛార్మి హీరోయిన్ నటించబోతోంది. ముందు ఈ సినిమాలో హీరోయిన్‌గా సుహానీ అని అనుకున్నారు కానీ కొన్ని కారణాల వల్ల ఆమెకి బదులుగా ఛార్మినే ఎన్నుకుంటున్నట్టు టాలీవుడ్ సమాచారం. ఈ సినిమా ఛార్మి కెరీర్‌కి మంచి టర్నింగ్ కావచ్చు.

